
మీ ఆత్మీయులలో... స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు... విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY, VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 05-02-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 117 పేజీలు : 08 వెల : 1 రూపాయి




## ఉద్యోగ సంఘాల నేతలతో మాట్లాడండి

: ఏపీ సీఎం జగన్



అమరావతి: పీఆర్సీకి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న ఉద్యోగ సంఘాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు రావాలని మరోసారి ఆహ్వానించింది. ఈ నేపథ్యంలో ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరిపే అవకాశం ఉంది. రేపట్నుంచి ఉద్యోగుల సహాయ నిరాకరణ నేపథ్యంలో చర్చలు జరపాలని ప్రభుత్వం యోచిస్తోంది. చలో విజయవాడ విజయవంతం కావడంతో సమ్మె ప్రభావం తీవ్రంగా ఉండనుందని అంచనా వేసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సీఎంను కలిసిన మంత్రులు బుగ్గన

తరువాయి 2లో..



# జన శిక్షణ సంస్థాన్ ఛైర్మన్‌గా సి.ఎ.రామరాజు

**- కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ**



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : కేంద్ర ప్రభుత్వ జన శిక్షణా సంస్థాన్ ఛైర్మన్‌గా సి.ఎ. రామరాజు నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఎంట్రప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ (ఎస్‌డి & వి డివిజన్) ఉత్తర్వులు (ఎఫ్.నెం. 33/04/2020-డిజెఎస్ఎస్-ఎంఎస్‌డిఇ) జారీ చేసింది. ప్రముఖ స్వచ్ఛంద సంస్థ 'లెర్నింగ్ ట్రీ' వ్యవస్థాపక డైరక్టర్‌గా వ్యవహరిస్తున్న ఈయన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పొందడానికి, మహిళా సాధికారత, డిజిటల్ అక్షరాస్యత, వయోజన విద్య మొదలగు శిక్షణా కార్యక్రమాలను ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం, సహకారంతో కొన్నేళ్లుగా నిర్వహిస్తున్నారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ముఖ్యంగా విద్య, ఉపాధి రంగాలకు సంబంధించిన నైపుణ్యాభివృద్ధి సంస్థల కార్యక్రమాల్లో 23 ఏళ్లుగా రామరాజు భాగస్వాములయ్యారు. అదే విధంగా గిరిజన ప్రాంతాలలో విశేషమైన సేవలందించారు. కాగా రామరాజు సేవలను గుర్తించి కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఎంట్రప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ విశాఖపట్నం జన శిక్షణా సంస్థాన్‌కు ఛైర్మన్‌గా నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనశిక్షణా సంస్థాన్ సంస్థ ద్వారా నిరక్షరాశ్యులు, స్కూల్ డ్రాపౌట్లు, అల్పాదాయ వర్గాలకు ఉచిత శిక్షణలను నిర్వహిస్తామన్నారు, తద్వారా స్వయం ఉపాధి కల్పించడబడుతుందని తెలిపారు.

# చంద్రంపాలెం దుర్గాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



మధురవాడ (విజయభాను న్యూస్) : చంద్రంపాలెం జాతర గట్టుపై వెలిసిన శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శిశిర మాఘ మాసం సందర్భంగా శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా విశాఖ 6 వ వార్డ్ పరిధిలో గల చంద్రంపాలెం దుర్గాలమ్మ ఆలయంలో అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, పట్నాల హరి ప్రసాద్ శర్మ, పట్నాల మూర్తి శర్మ, హరి స్వామి ఆధ్వర్యంలో నిత్యార్చనతో పూజలతో ప్రారంభించి అనంతరం ప్రత్యేక కుంకుమార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్ర మాలు అలాగే సాయంత్రం అమ్మవారికి పంచామృత సుగంధ జలాభిషేకం జరిపించి, ప్రత్యేక అలం కరణతో భక్తులకు దర్శనం కలిపించి అనంతరం నగరంలోని మద్రిపాలెంకు చెందిన వెంకట ఆదినారాయణ సమకూర్చిన పులిహోర ప్రసాదం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అందించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు పివిజి అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, సభ్యులు పిళ్లా వెంకటరమణ, పోతిన శివ అప్పారావు, బంక వాసు, కేశనకుర్తి అప్పారావు, పిళ్లా పోతరాజు, పి.వెంకటరమణ, సూరి పాత్రుడు, పిళ్లా అప్పన్న, డి.సూరిబాబు, పి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 'జైల్ భరో' గోడపత్రిక ఆవిష్కరణ




గాజువాక : (విజయభాను న్యూస్) : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 13వ తారీకు " జైల్ భరో " కార్యక్రమం గోడ పత్రికను విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు శుక్రవారం కర్మాగారంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ ప్రతినిధులు జె అయోధ్య రామ్, గంధం వెంకట్రావు, కె సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఫిబ్రవరి 12వ తారీకు నాటికి నిరాహారదీక్ష శిబిరం ప్రారంభించి సంవత్సరకాలం పూర్తవుతున్న సందర్భంగా ఫిబ్రవరి 13వ తారీఖున పెద్ద ఎత్తున జైల్ భరో కార్యక్రమం ద్వారా తమ నిరసనను తెలియజేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ ప్రతినిధులు వైటి దాస్, వై మస్తానప్ప, గణపతి రెడ్డి, బొడ్డు పైడిరాజు, కొమ్మినేని శ్రీనివాస్, వరసాల శ్రీనివాస్, సిహెచ్ సన్యాసిరావు, డి. సురేష్ బాబు, ఉగ్రం, డి వి రమణ రెడ్డి, జి ఆర్ కె నాయుడు, డేవిడ్, మహాలక్ష్మి నాయుడు, పరంధామయ్య తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పిసిఎల్ విశాఖ రిఫైనరీలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం




గాజువాక : (విజయభాను న్యూస్ ): ఫిబ్రవరి 04, 2022న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, హెచ్ పీసీఎల్ విశాఖ రిఫైనరీ అవగాహన చర్చ కార్యక్రమం నిర్వహించింది. హలో హెచ్ పి లో భాగంగా క్యాన్సర్ అవగాహన పై వర్చ్యువల్ పద్దతిలో జరిగిన కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో హెచ్ పీసీఎల్ విఆర్ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గున్నారు . ఈ కార్యక్రమం మెడికవర్ హాస్పిటల్ సమన్వయము తో నిర్వహించారు. కాన్సర్ పై అవగాహన ఎంతో అవసరమని, వర్తమాన సమాజం లో మారుతున్న జీవన శైలి కి అనుగుణంగా ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకొని తగిన వ్యాయామం చేస్తూ ఒత్తిడిని తగ్గించుకోవడం ఎంతో ముఖ్యమం అని మెడికవర్ కాన్సర్ వైద్య నిపుణలు డా. రవీంద్ర సూచించారు. ఇందులో భాగంగా కాన్సర్ కారకాల కోసం లక్షణాలను ముందస్తుగా గుర్తించడం, రోగ నిర్ధారణ, చికిత్స, వ్యాధిని నయం చేయడం కోసం క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమం లో హెడ్ -హెచ్ ఆర్ కె నగేష్ మాట్లాడుతూ హెచ్ పిసిఎల్ విశాఖ రిఫైనరీ ఆరోగ్యంపై ప్రధానంగా దృష్టి సారిస్తుందని, ఇందులో భాగంగా కాన్సర్ పై అవగాహన కార్యక్రమం జరిగిందని, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు డాక్టర్ తెలియజేసే విదంగా ఆరోగ్య సూచనలు పాటించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో హెచ్ పిసిఎల్ విశాఖ రిఫైనరీ డాక్టర్లు, సీనియర్ అధికారులు పాల్గున్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఉద్యోగ సంఘాల నేతలతో మాట్లాడండి

రాజేంద్రనాథ్, బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పరిస్థితిని వివరించారు. దీంతో ఉద్యోగులతో మాట్లాడి సమ్మెను విరమింపజేయాలని సీఎం జగన్ వారికి సూచించారు. దీంతో పీఆర్సీ సాధన సమితి నేతలతో భేటీ అయ్యేందుకు ఇప్పటికే మంత్రులు సచివాలయానికి చేరుకున్నారు.

# ఏయూతో ఐఓసిఎల్ ఎంఓఏ

**- చెయిర్ ప్రొఫెసర్‌ల మంజూరుకు అంగీకారం**

**- ఏయూతో దీర్ఘకాలిక అనుబంధాన్ని కొనసాగిస్తాం**




ఆంధ్రవిశ్వవిద్యాలయం ( విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయంతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఓసిఎల్) మెమరాండం ఆఫ్ అగ్రిమెంట్(ఎంఓఏ)ను చేసుకుంది. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఐఓసిఎల్ పేరుతో మూడు చెయిర్ ప్రొఫెసర్‌లు ఏర్పాటు చేయడానికి ఈ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, ఐఓసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.ఎస్.ఎస్ రావు సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఐఓసిఎల్ జనరల్ మేనేజర్(హెచ్ఆర్-సిఎస్ఆర్) జి.స్వామినాథన్‌లు సంతకాలు చేశారు. అనంతరం ఒప్పంద పత్రాలను రెండు సంస్థల ప్రతినిధులు పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఐఓసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.ఎస్.ఆర్ రావు మాట్లాడుతూ దీర్ఘకాలిక లక్ష్యాలు, విశాల దృక్పధాలతో పనిచేస్తున్న ఏయూ విజన్ తమను ఆకర్షించిందన్నారు. యువతను పరిశ్రమల అవసరాలకు అనుసంధానం చేస్తూ సిద్దం చేయాలనే దార్శనిక నిర్ణయం ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఆలోచనలు శుభపరిణామమన్నారు. ఉపాధిని పొందడానికి యువతను సిద్దం చేయాలని మంచి ఆలోచన మెరుగైన అవకాశాలను సృష్టిస్తుందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంతో భవిష్యత్తులో నైపుణ్య శిక్షణ సంబంధిత రంగాలలో కలసి పనిచేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. ఐఓసిఎల్ ప్రత్యామ్నాయ ఇంధనాల దిశగా కృషిచేస్తోందన్నారు. ఏయూతో కలసి పనిచేయడానికి, దీర్ఘకాలిక అనుబంధాన్ని పెంపొందించే దిశగా ఈ ఎంఓఏ ఉపకరిస్తుందన్నారు. పౌరులను మలచే విశిష్ట కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయాలు నిర్వహిస్తున్నాయని అన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఐఐటి దిల్లీ తరహాలో ఏయూలో చెయిర్ ప్రొఫెసర్ విధానాన్ని ప్రారంభిచామన్నారు. 2022 చివరి నాటికి ఏయూలో 25 చెయిర్ ప్రొఫెసర్‌ల ఏర్పాటు లక్ష్యంగా తాము పనిచేస్తున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులను పరిశ్రమలతో అనుసంధానం చేయడం సాధ్యపడుతుందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంతో ఎంతో నమ్మకం ఉంచి చెయిర్ ప్రొఫెసర్‌లను కేటాయించడం పట్ల ఐఓసిఎల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రా రెడ్డి వర్చువల్ విధానంలో మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం రాష్ట్రంలో నిబద్ధతతో నిర్ధేశిత లక్ష్యాలను సాధించే విశ్వవిద్యాలయంగా ఏయూ నిలుస్తోందన్నారు. త్వరలో శతాబ్ధి వేడుకలకు సిద్దమవుతున్న ఏయూ రాష్ట్రానికి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, క్రిష్ణమంజరి పవార్, డి.వి.ఆర్ మూర్తి, చల్లా రామక్రిష్ణ, ఐఓసిఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు ప్రభుత్వ కేన్సర్ ఆసుపత్రి అవసరం ఉంది!

**- దీక్ష కి మద్దతు తెలిపిన తెలుగుదేశం, బీజేపీ, జనసేన, కాంగ్రెస్, సీపీఐ, ప్రజాసంఘాలు**



విజయనగరం ( విజయభాను న్యూస్): కనీస అభివృద్ధి కి నోచుకోని విజయనగరం శ్రీకాకుళం జిల్లాలో గిరిజన ప్రాంతాలతో పాటు మైదాన ప్రాంతాల్లో కూడా క్యాన్సర్ బారిన పడి ఎందరో మరణిస్తున్నారని,తక్షణమే ప్రభుత్వం విజయనగరం జిల్లాకు క్యాన్సర్ ఆసుపత్రి ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంజూరు చేయాలని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ కోరారు.శుక్రవారం ఉదయం స్థానిక మయూరి జంక్షన్లో విజయనగరం యూత్ ఫౌండేషన్ సహకారంతో ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి సాధన సమితి ఆధ్వర్యంలో జేఏసీ అధ్యక్షుడు బీశెట్టి బాబ్జీ సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం తెలుపుతూ ఆయన మాట్లాడారు.ప్రభుత్వం వృధాగా డబ్బులు ఖర్చు చేసి కంటే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు,ఈ దీక్షా శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు,ప్రారంభించారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లా ప్రజల పరిస్థితులు అర్థం చేసుకోవాలని క్యాన్సర్ ఆసుపత్రి మంజూరు చేయాలని కోరారు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపిరాజు,విజ్జపు ప్రసాద్,ప్రసాదుల లక్ష్మీప్రసాద్,సిపిఐ రాష్ట్ర నాయకులు నాయకుడు కామేశ్వరరావు,బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డి పావని,తీగెల హరినాద్,బవిరెడ్డి శివప్రసాదరెడ్డి,కుసుమంచి సుబ్బారావు,జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి,ఆదాడ మోహనరావు,నర్సింగరావు, త్యాడ రామక్రిష్ణ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శరగడం రమేష్,దళిత నేత పాండ్రంకి వేంకటరమణ తదితర పార్టీల నాయకులతో పాటు ఐయమ్ఏ అధ్యక్షుడు డాక్టర్ జెసినాయుడు,ప్రముఖ న్యాయవాది నాలగెస్పలరాజు, ఐకాస కన్వీనర్ మమ్ముల తిరుపతిరావు,కో కన్వీనర్ ఐ.గోపాలరావు,సభ్యులు సమన్విత రెడ్డి,లెండీ కళాశాల చైర్మన్ మధుసూదన రావు,వారితోటి యజమానులు ప్రముఖ న్యాయవాది నాలుగేస్యల రాజు ,ప్రైవేట్ కళాశాలలనుండి బివిరావు, ఆర్ యమ్పీల నాయకులు జంగం జోషి,గణేశ్,గెద్ద చిరంజీవి, పియమ్పీల నాయకుడు పేరి రామయ్య పంతులు, హెడ్రాస్ ఆర్గనైజేషన్ కొండబాబు, మీనా, స్రవంతి,దుర్గ గుడి స్వాతి,,జిల్లా రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం దవళ సర్వేశ్వరరావు, సంగీత్,పుష్ప,వివిధ స్వచ్ఛంద సంస్థల నుండి రామక్రిష్ణ,పద్మ,చౌదరి,పద్మలత, ఈశ్వరప్రసాద్, చంద్రిక, వికాష్ పాండే,బాలు యాదవ్,ఇసరపు శేఖర్ యాదవ్,లోక్ సత్తా పార్టీ నాయకులు నాగభూషణం,మొల్లేటి నాయుడు, రాజారావు, సిమ్మశ్రీను ఎన్నిబాబు,బోర రమేష్,బాస్కర్ తదితరులు పాల్గొన్నారు. విజయనగరం యూత్ ఫౌండేషన్ అద్యక్ష,కార్యదర్శులు షేక్ ఇల్త మాస్,అంబులెన్స్ శివ,అనిల్, శరత్, కళ్యాణ్, వంశీ, నిర్వహణలో ప్రజా గాయకులు దేవిశ్రీ, ఉదయబాస్కర్లు తమ గేయాలతో క్యాన్సర్ ఆసుపత్రి సాధనకు కృషి చేయాలని సంఘీభావం తెలిపారు.



# సంక్షేమ పథకాలు ప్రజలకు సత్వరమే అందించాలి

**- ప్రతి ఒక్కరూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా బాధ్యతాయుతంగా పని చేయాలి**

**- నూతన వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేసిన కేకే రాజు**



సీతమ్మధార (విజయభాను న్యూస్) : జీవీఎంసీ జోన్ -3 పరిధిలో 14, 24, 25, 26 వార్డులకు సంబంధించి ఇటీవలే కొత్తగా ఎంపికైన వాలంటీర్లకు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, జోనల్ కమిషనర్ శివప్రసాద్ చేతుల మీదుగా శుక్రవారం నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం 24 వ వార్డు నక్కవానిపాలెంలో గల సచివాలయంలో జరిగినది. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సత్వరమే అందించే విషయంలో బాధ్యతాయుతంగా వుంటూ ఇటు ప్రభుత్వానికి , అటు ప్రజలకు వారదిలా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడి పద్మావతి, 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు , 24వార్డ్ కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, 25వ వార్డు కార్పొరేటర్ సారిపల్లి గోవింద మరియు 26 వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం జగన్‌ను కలిసిన ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ థియరీ బెర్దెలాట్



అమరావతి: తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ (బెంగళూరు) థియరీ బెర్దెలాట్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు.



# ఉపాధ్యాయులకు సీఎం జగన్ శుభవార్త, 30 వేల మందికి ప్రమోషన్లు

### - జగనన్న భూహక్కు-భూరక్ష పథకంతో భూవివాదాలకు చరమగీతం

### - ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు ప్రభుత్వం త్వరలో ప్రమోషన్లు కల్పించనుందని, మ్యాపింగ్ పూర్తయిన 19 వేల స్కూళ్లలో 22 వేల మంది, మ్యాపింగ్ కాని మరో 17 వేల పాఠశాలల్లో మరో 8 వేల మంది మొత్తం 30 వేల మందికి ఎస్ఓటీల నుంచి స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు కల్పించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అదేశంచినట్లు రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. నూతన విద్యా విధానంలో ఏర్పాటవుతున్న స్కూళ్లతో వీరికి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా, సబ్జెక్టుల వారీగా టీచర్ల నియామకం జరగుతుందని తెలిపారు. జూన్ నాటికి పదోన్నతులు, బదిలీల ప్రక్రియ పూర్తి కావాలని ముఖ్యమంత్రి సంబందిత అధికారులను అదేశించినట్లు తెలిపారు. ప్రతి మండలంలో రెండు పాఠశాలలు ఇక కళాశాలలుగా మార్పు చెందనున్నాయని ఒకటి కో-ఎడ్యుకేషన్.. మరొకటి పూర్తిగా బాలికల కోసమే కేటాయించనున్నట్లు తెలిపారు.

దశాబ్దాల భూ వివాదాలకు చరమ గీతం పాడేలా వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు- భూరక్ష పథకానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారని అన్నారు. సమగ్ర భూ సర్వే చేపట్టి ఆస్తుల చెంతనే రిజిస్ట్రేషన్ చేసే వ్యవస్థను తీసుకొచ్చారని. ఆధునిక సాంకేతిక డిజిటల్ పద్ధతిలో రికార్డులు భద్రంగా ఉంటాయని అన్నారు.

హ్యూమన్ హెయిర్ ఇండస్ట్రీ అసోసియేషన్స్ ద్వారా సత్కారం పొందినందుకు సంతోషంగా ఉందని చైనాకు భారతదేశం నుండి మానవ జుట్టు స్మగ్లింగ్ విషయంలో వారి ఆందోళనను వాణిజ్య కమిటీ స్వీకరించిందని అన్నారు. డిజిఎఫ్ టి(డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్) నుండి సానూకూల ఉత్తర్వుల అనంతరం భారతదేశంలో 8 లక్షల ఉద్యోగాలు కల్పించబడతాయని, రూ. 45,000 కోట్ల మేర వ్యాపారం జరగనుందని అన్నారు.



బీజింగ్‌లో జరిగే వింటర్ ఒలింపిక్స్‌ను భారతదేశం దౌత్యపరంగా బహిష్కరించడాన్ని తాను పూర్తిగా మద్దతు ఇస్తున్నానని. గాల్వాన్ వ్యాలీలో భారత్‌పై దాడికి పాల్పడిన సైనికుడిని ఒలింపిక్స్‌లో టార్చ్‌బేరర్‌గా చైనా ఎంపిక చేయడం చాలా శోచనీయం అన్నారు. చైనా రెచ్చగొట్టే చర్యలకు భారతదేశం సరైన సమాధానం చెప్పాలని కోరారు.

# శ్రీకాకుళంలోని చేనేత క్లస్టర్లకు ఆర్థిక సాయం

### - రాజ్యసభలో ఎంపీ వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూఢిల్లీ(విజయభాను న్యూస్) : శ్రీకాకుళం జిల్లాలోని రెండు చేనేత క్లస్టర్లకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం మంజూరు చేసినట్లు టెక్స్‌టైల్స్ శాఖ సహాయ మంత్రి శ్రీమతి దర్శన జర్దోషి తెలిపారు. రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ శ్రీకాకుళం జిల్లాలోని రెండు చేనేత క్లస్టర్లకు ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం వాటికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసినట్లు వెల్లడించారు. అయితే అదే జిల్లాలోని పొందూరు క్లస్టర్‌కు ఆర్థిక సహాయానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రతిపాదన అందలేదని మంత్రి తెలిపారు. అలాగే పొందూరు ఖాదీకి ప్రస్తుతానికి జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ) టాగ్ లేదని చిన్న తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపిందని కూడా మంత్రి చెప్పారు.



డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ మామగారైన నర్సీపట్నం వాస్తవ్యులు కీ.శే.రుత్తల వెంకటరమణ మూర్తి (మున్సబ్ బాబురావు)ఇటీవల స్వర్గస్తులు కావడంతో నర్సీపట్నం లో గల వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సంతాపం తెలియజేసి నివాళులర్పించిన మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్, కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, పలాస చైర్మన్ బల్లా గిరిబాబు, మాజీ శాసనసభ్యులు పిరియా సాయిరాజ్, మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, పార్టీ విప్ నాగార్జున యాదవ్, పలాస మున్సిపాల్ కౌన్సిలర్ అంబటి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఇబ్బందులు ఉంటాయి.. చర్చల ద్వారానే పరిష్కారం'

మంత్రి ఆదిమూలపు సురేష్



తాడేపల్లి: ప్రతి పీఆర్సీ అమలులో ఇబ్బందులు ఉంటాయని అవి చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. ఈ మేరకు ఆయన తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.. 'నేను ఉద్యోగిగా 6 పీఆర్సీలు చూశా. అప్పుడూ ఇలాంటి సమస్యలు వచ్చాయి. ఉద్యోగులకు సమస్యలు రావడం సర్వసాధారణం. గెజిటెడ్ అధికారులకి సమస్యలు ఉన్నా రోడ్లు ఎక్కి ఆందోళన చెయ్యరు. గౌరవంగా మాట్లాడి పరిష్కరించుకుంటారు. గతంలో దళిత అధికారులు అంటే చులకన భావం ఉండేది. పోస్టింగ్, ప్రమోషన్లలో అన్యాయం జరిగేది. ఇప్పుడు పరిస్థితి మారింది. ఇలాంటి అసోసియేషన్ వల్ల న్యాయం జరుగుతుంది. సీఎం జగన్ దళిత పక్షపాతి. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించారు. మంచి స్థానాల్లో దళిత అధికారులకు సీఎం జగన్ అవకాశం ఇచ్చారు' అని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు.

# పిహెచ్‌డి థీసిస్‌ల డిజిటలైజేషన్ ప్రక్రియ ప్రారంభం

### - పరిశోధన గ్రంధాలను శోధ్‌గంగలో అందుబాటులో ఉంచుతాం




ఆంధ్రవిశ్వవిద్యాలయం ( విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పరిశోధన గ్రంధా(పిహెచ్‌డి థీసిస్)లు డిజిటలైజేషన్ చేసే ప్రక్రియను శుక్రవారం ప్రారంభించారు. ఉదయం ఏయూ డాక్టర్ వి.ఎస్ క్రిష్ణ గ్రంధాలయంలో జరిగిన కార్యక్రమంలో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రక్రియను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యూజీసీ సూచించిన విదంగా శోధ్‌గంగ వెబ్‌సైట్‌లో పొందుపరచే విధంగా పరిశోధన గ్రంధాలను డిజిటలైజేషన్ చేయడం జరుగుతోందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా థీసిస్‌లు డిజిటల్ రూపంలో తీసుకురావడం జరిగిందన్నారు.

గతంతో జరిగిన పరిశోధన గ్రంధాలను పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేసే ప్రక్రియను ప్రారంభించామన్నారు. ఏడాది కాలంలో ఈ ప్రక్రియను పూర్తిచేస్తామన్నారు. ఎన్‌ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఇవన్నీ పరిగణలోనికి వస్తాయన్నారు. పుస్తక రూపంలో ఉన్న పరిశోధన గ్రంధాలను పరిరక్షించడం ఎంతో క్లిష్టంగా మారిందన్నారు. వీటిని పూర్తిస్థాయిలో సంరక్షించడంలో భాగంగా డిజిటల్ రూపంలోనికి తీసుకువస్తున్నామన్నారు. తద్వారా వీటిని ఎక్కువ మందికి అందుబాటులో ఉంచడానికి సాధ్యపడుతుందన్నారు. విశిష్ట పరిశోధనలను అందరికీ అందుబాటులో ఉంచుతూ జ్ఞానాన్ని విశ్వవ్యాప్తం చేయడం దీని ప్రధాన లక్ష్యమన్నారు. గ్రంధాలయ అధికారి ఆచార్య పి.వెంకటేశ్వర్లును అభినందించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, విజయలక్ష్మి, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, క్రిష్ణమంజరి పవార్, డీన్‌లు ఆచార్య ఎన్.సత్యనారాయణ, ఎన్.ఏ.డి పాల్, ఆచార్య జర్ర అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## దళిత గోవిందం, మత్స్య గోవిందం పథకాలు కార్యరూపం దాల్చే విధంగా కృషి

### - టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ని కలిసిన వాసుపల్లి జానకిరామ్



అమరావతి (విజయభాను న్యూస్): తిరుమల తిరుపతి దేవస్థానం టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డిని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ, పాలకమండలి సభ్యులు, వాసుపల్లి జానకిరామ విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రీవారి సేవలు దశదిశలా వ్యాపింపజేసి ప్రధానంగా సామాన్య భక్తులకు శ్రీవారి సేవలు అందుబాటులో రావాలనే సంకల్పం తో గతంలో మత్స్య గోవిందం, దళిత గోవిందం పథకాలతో స్వామివారి కల్యాణాన్ని మత్స్యకార దళితవాడలో గ్రామాల్లో జరిపించి అదేవిధంగా పేదలకు ఉచిత వివాహాలు దేవదేవుని సన్నిధిలో జరిపించే విధంగా కృషి చేశారని, ప్రస్తుత ముఖ్యమంత్రి వర్యులు వై స్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్న ప్రస్తుత తరుణంలో ఈ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టి, శ్రీవారి సేవకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొనే విధంగా శ్రీవారి సేవలు అందే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా జానకిరామ్ వైవీ సుబ్బారెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు.

వై వి సుబ్బారెడ్డి ఈ విషయంపై స్పందిస్తూ పాలకమండలిలో ఈ పథకాలు విషయమై చర్చించి మంచి నిర్ణయం తీసుకొని దళిత గోవిందం, మత్స్య గోవిందం పథకాలు కార్యరూపం దాల్చే విధంగా కృషి చేస్తామని టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి గారు హామీ ఇచ్చారు.



విజయవాడలో మత్స్య శాఖ కార్యాలయంలో మత్స్య శాఖ కమిషనర్ కన్నబాబు ని మర్యాదపూర్వకంగా కలుసుకొని మత్స్య పరిశ్రమకు సంబంధించిన సమస్యల పై చర్చించిన వాసుపల్లి జానకిరామ్

## ఎమోషనల్ ఇంటిలిజెన్స్ నేడు ఎంతో అవసరం

### - ఐఓసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.ఎస్.ఎస్ కుమార్

ఆంధ్రవిశ్వవిద్యాలయం ( విజయభాను న్యూస్) : మానవ జీవితంలో ఎమోషనల్ ఇంటిలిజెన్స్ ఎంతో ప్రభావాన్ని చూపుతుందని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.ఎస్.ఎస్ కుమార్ అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో కలసి కార్యాలయంలో ఏయూ సాఫ్ట్‌స్కిల్స్ అధ్యాపకుడు, భాషా శాస్త్రవేత్త చల్లా క్రిష్ణవీర్ అభిషేక్ రచించిన ' పీస్ కమ్యూనికేషన్ త్రూ ఎమోషనల్ ఇంటెలిజెన్స్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ప్రతీ వ్యక్తి శాంతికి అంబాసిడర్లుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో భాషరాని సందర్భాలలో ఎమోషన్స్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత చల్లా క్రిష్ణవీర్ అభిషేక్‌ను అభినందించారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, జర్నలిజం విభాగాధిపతి ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, యూజీసీ హెచ్‌ఆర్‌డిసి డీన్ ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు

భారతీయత అంటే భిన్న సంస్కృతుల, తాత్త్విక ధారల సమ్మేళనం, సహజీవనం అనేది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రబోధం. 'మహాయాన సంప్రదాయాలలో విగ్రహారాధన, అవతారతత్వం, పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు చోటుచేసుకున్నవి. ఆదిశంకరుల గురువైన గౌడపాదాచార్యులు బౌద్ధ సంప్రదాయంచే ప్రభావితులైనట్లుగా చెప్పబడుట సువిదితాంశమే. ఆయన బుద్ధుడిని హైందవావతారంగా గుర్తించి ప్రస్తుతించారు... బౌద్ధ, జైన, హిందూ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చిరకాల సహజీవనం జరిపి ఎన్నెన్నో ఆదానప్రదానాలకు లోనైనవి.. ఆదిశంకరుల అనంతర కాలంలో బౌద్ధ జైనమతాలు రక్తపాత రహితంగా హిందూమత సంప్రదాయాలతో సమరసమైపోవడం కూడా ఒక అద్భుతావహ అనుభవము. అలాగే ఇస్లాం, క్రీస్తు, పారశీక మతాలు భారతీయతను సంతరించుకున్నవి... భాషా, ప్రాంత, మతమూలకమైన భావ వైవిధ్యాన్ని సమన్వయపరచి జాతీయ సమైక్యతలో వినియోగపడే దిశలో వాటిని మలుచుకునే ప్రక్రియ ఈ దేశానికి అనాది నుండి అలవడిందే' అని పీవీ వివరించారు. 'అనేక చారిత్రకాంశాలపై భిన్నాభిప్రాయాలున్నాయి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు... సింధులోయకు చెందే హరప్పా మొహంజదారో సంస్కృతి ద్రావిడులకు చెందినదా, ఆర్యులదా అంటూ వాదవివాదాలిప్పటికీ కొనసాగుతున్నవి' అని వివరిస్తూ- భారతీయ ప్రాచీనాంశాలపై విస్తృత పరిశోధనలు జరగాలని పీవీ సూచించారు.

మానస సరోవర యాత్ర తొలి బృందంలో పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్‌రావు కూడా ఉన్నారు. ఈ పర్యటన అనంతరం ఆయన రాసిన 'కైలాస దర్శనం' పుస్తకానికి పీవీ రాసిన ముందు మాట.. కైలాస మానస సరోవర యాత్రను గురించిన ఈ గ్రంథంలో భారతీయ ప్రాచీన సంస్కృతికి చెందిన కొన్ని ముఖ్యాంశాల వివరణకు పూనుకొనడం జరిగింది. హిమాలయ మేరు పర్వతాలు, గంగా, యమునా, సింధూ నదులు, హిందూ దేవీ దేవతా గాథలకు చెందే పలు ప్రదేశాలు, అనేక ఋషుల ఆశ్రమ కేంద్రాలు, హిమాచల పరిసరాలలోని ఎన్నో పవిత్ర స్థలాలు పేర్కొనబడ్డాయి. వైదిక సంస్కృతి, జైన, బౌద్ధ సంస్కృతి, పౌరాణిక సంస్కృతి అనే మూడు శాఖలు కూడా భారతదేశానికి చెందినవే. ఈ మూడు సంస్కృతులు కూడా విశ్వవ్యాప్తంగా ప్రభావం వేసినవి. మానవ నాగరికతా వ్యాప్తికి అసాధారణ పాత్ర వహించినవి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు. ఈ సుదీర్ఘ వివాదంపై ఇతోధిక పరిశోధన కావలసి వుంది.

గత రెండు శతాబ్దాలలో పాశ్చాత్య విద్వాంసుల ఆధిక్యత మన విజ్ఞాన విద్యారంగాలలో విరివిగా కొనసాగినది. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతూనే ఉంది. విదేశీ పరిపాలనలో, సంస్కృతీ విజ్ఞానరంగాలలో కొన్ని నియంతృత్వ ధోరణులు అమలైనవి. దివ్య జ్ఞాన సమాజానికి చెందిన మేడం బ్లావైట్‌స్కీ, అనీ బిసెంటు, మిస్టర్ జడ్జిలాంటి వారు తమకు విశ్వాంతరాళాల నుంచి కుతుమి, మోర్యాయనే (బౌద్ధ) దివ్యాత్మల నుంచి దివ్య సందేశాలు వస్తుంటాయని చెపితే, నిజమే కాబోలుననుకొని విశ్వసించినవారు అనేకులున్నారు. తుదకు అదంతా బూటకమని కీ.శే.జిడ్డు కృష్ణమూర్తిగారు ఖండించిన విషయం సువిదితాంశమే. బ్రిటీషు హయాంలో ఇలాంటి ఉదంతాలు అనేకం జరిగినవి.

# సమస్యల గుర్తించేందుకు త్వరలో ప్రాంతీయ సదస్సులు

**- బీసీ మంత్రి వేణుగోపాల్‌కృష్ణ హామీ ఇచ్చినట్టు తెలిపిన యాత సంఘం పెద్దలు, బీసీ కులాల కార్పొరేషన్ల డైరెక్టర్ల బృందం**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వెనుకబడిన కులాల వారి సమస్య పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ చెల్లుబోయిన గోపాలకృష్ణ హామీ ఇచ్చినట్టు ఉత్తరాంధ్ర యాత సంక్షేమ, సాంస్కృతిక సేవా సంఘం అధ్యక్షులు పిల్లి నూకరాజు, సంఘ పెద్దలు, ఏపీ బీసీ కార్పొరేషన్ల డైరెక్టర్లతో కూడిన బృందం తెలిపింది. ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖపట్నం వచ్చిన మంత్రి వేణుగోపాలకృష్ణను ఉత్తరాంధ్ర యాత సంక్షేమ, సాంస్కృతిక సేవా సంఘం అధ్యక్షులు పిల్లి నూకరాజు, కార్యవర్గ సభ్యులు దొడ్డి కన్నారావు, సంపంగి మంగరాజు, ఖండిపల్లి శ్రీధర్, నెల్లి సోమేష్, పోలవరపు రాజు, ఆంధ్రప్రదేశ్ యాత కార్పొరేషన్ డైరెక్టర్ పోలవరపు అప్పారావు (అరకు), ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ రాయుడు శ్రీను, అడ్వకేట్ రాయుడు రవి, మధుకుమార్, కడలి సుబ్బారావు, డా.కడలి సత్యవరప్రసాద్, ప్రముఖ పారిశ్రామికవేత్త రమణమూర్తి తదితరులు శుక్రవారం మంత్రిని కలశారు. ఉత్తరాంధ్రలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి సవివరంగా వివరించారు. వెనుబడిన కులాలవారు క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటోన్న సమస్యలను గుర్తించేందుకు త్వరలోనే ప్రాంతీయ సదస్సులు నిర్వహించబోతున్నట్టు పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అన్ని కులాల సంఘ నాయకులు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లతో ప్రాంతీయ సదస్సుల్లో గుర్తించిన సమస్యలు జిల్లా స్థాయిలో పరిష్కారం చేయగలిగేవి కలెక్టర్లలో చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్టు నూకరాజు తెలిపారు. క్షేత్ర స్థాయిలో గుర్తించిన జటిలమైన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపినట్టు పేర్కొన్నారు. అర్హులై ఉండి ఇప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారికి అందే విధంగా సాధ్యమైనంతవరకూ ఈ ప్రాంతీయ సదస్సులోనే పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని మంత్రి తెలిపారని నూకరాజు పేర్కొన్నారు. ముఖ్యంగా ఆయా బీసీ కులాల వారు రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్ డిపార్టమెంట్ల నుంచి ఎదురవుతున్న సమస్యలను గుర్తించి ఆయా ఉన్నతాధికారుల సమక్షంలో చర్చించే పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నట్టు నూకరాజు తెలిపారు. ఈ సదస్సుల్లో వెనుకబడిన కులాలకు చెందిన సంఘ పెద్దలు, ప్రజాపతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు భాగస్వామ్యం కావాలని కోరినట్టుగా తెలిపారు. వెనుకబడిన కులాల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిగారు కట్టుబడి ఉన్నారని వారి సంక్షేమానికి నిత్యం పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా జిల్లా పరిషత్ సమావేశాలల్లో బీసీ కులాల కార్పొరేషన్ల చైర్మన్లు హాజరై సమస్యలను వివరించేందుకు అనుమతి ఇచ్చినందుకుగాను ఈ సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్త, పూడిక తొలగింపు

**- చెత్త తొలగింపు పై నేరుగా ఉద్యమించిన గంకల**

**- పారిశుధ్య కార్మికులతో పాటుగా ఉద్యమ స్ఫూర్తి తో స్వయంగా డ్రైనేజీలో చెత్తను మోసిన గంకల**

కంచరపాలెం(విజయభాను న్యూస్) : కొండవాలు ప్రాంతం 48వ వార్డ్ ఇందిరానగర్ -4,5 ప్రాంతాలలో నెలకొన్న సమస్యలపై 48వ వార్డ్ కార్పొరేటర్,జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు పర్యటించి,డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్త,పూడిక తొలగింపు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఉదయం నుంచి పారిశుధ్య కార్మికులతో పాటుగా ఉద్యమ రూపంలో స్వయంగా డ్రైనేజీ లో చెత్తను ఎత్తి తొలగించారు.కొండ వాలు ప్రాంతాలు కావడంతో మెట్ల మార్గాన వెళ్లి డ్రైనేజీ లలో దిగి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చెత్తను తొలగించారు.ఇలా తొలగించిన చెత్తాచెదారాన్ని కార్పొరేషన్ పారిశుధ్యకార్మికులు లారీలలో ఎక్కించి డంపింగ్ యార్డులకు తీసుకెళ్ళారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిస్కారమే గుడ్ మార్నింగ్ గంకల అని,గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన పిర్యాదు మేరకు తక్షణమే నేరుగా పర్యవేక్షణ చేసి పరిష్కారం చూపుతామని తెలిపారు.రోడ్లకు ఇరువైపులా ఉన్నటువంటి సైడ్ కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించి బ్లీచింగ్ చెల్లించడం జరిగింది. అనంతరం గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగించారు.పేరుకుపోయిన చెత్త తొలగింపు పట్ల గంకల చూపిన చొరవ పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## సమయం కవి

### తెలుగు భాష

ప్రేమ చూపు మాటలతో తెలుగు భాష
తెనుగు పదాలల్లికతో చనువులాట
తేట తెలుగు కదలికలు నదములుగ
తెలుగువారి నోట పదములు బాగ.
ప్రతి యింట వారు ఆరాధన తెలుగు తల్లిని
ప్రతి ఊరువారు భాషించే తెలుగు భాషని
రాత - మాట- పాటలు తెలుగు కళలుగ
తోరణాలు తోవలు - తెలుగు ముంగిట.
శ్రీ కృష్ణ దేవరాయ తెలుగు సేవ
మొల్లరాతలో తెలుగు మధురం
భావకవిత స్వరాలు దేవులపల్లి
తెలుగుపాట తీపిదనం సి.నా.రె.
కూడికతో అక్షరాలు కుమ్మరించి
కలంపట్టి చేతితో అక్షరపట్టి
రాతిని మలిచి ప్రాణం పోసే
అమరశిల్పి జక్కన చార్య.
అచ్చ తెలుగు రూపకాలు
రంగుల తైలం
కుంచునుండి జారాడె బొమ్మల రూపం

రచన: మజ్జి శ్యామసుందరరావు


## పంచాంగం

మాసం : మాఘ ; తిథి : చవితి ఉ.7.07; ఉత్తరాభాద్ర రా.7.40; వర్జ్యము లేదు.

**శనివారం 05-02-2022**

a **మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. b **వృషభం** : పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సం బంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. c **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. d **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. e **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. f **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలో చనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించి నంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవ కాశాలు లభిస్తాయి. g **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. h **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగి స్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయ వాదులతో సంప్రదింపుల ు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరి స్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. j **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. k **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. L **మీనం** :అడి టర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిల దొక్కు కుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి.

# భక్తుల పాలిట పెన్నిధి కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి



శ్రీఆంజనేయస్వామి భక్తులపాలిట పెన్నిధి. నిత్యం రామ ధ్యానంలో వుండే ఆయనను స్మరిస్తే అన్ని రకాల భూత, ప్రేత, పిశాచ భయాలను పోగొడతాడు. ధ్యానముద్రలో స్వయంభువుగా వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి అవతరించిన క్షేత్రమే హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ ఆలయం. వందల ఏళ్ల నుంచి భక్తులను దీవిస్తూ ధ్యానముద్రలో వున్న అంజనాసుతుని దర్శనాన్ని చేసుకుంటే అన్ని రకాలుగా మంచి ఫలితాలు లభిస్తాయి.

ముఖ్యంగా సంతానం లేనివారు స్వామిని దర్శించి నిండుమనస్సుతో ప్రార్థిస్తే సంతానం కలుగుతుందని పెద్దలు చెబుతారు.

రెండో ప్రతాపరుద్రునికి దర్శనం..

క్రీ.శ. 1148లో కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించే రెండో ప్రతాపరుద్రుడు వేటాడుతూ అలసి ఇక్కడ ఒక రాయిపై విశ్రమిస్తాడు. కాసేపటికి అతనికి పులి గాండ్రింపు శబ్దాలు వినిపించడంతో అప్రమత్తుడ్కై విల్లంబులు ధరించి అక్కడకు వెళుతాడు.

అక్కడ ఏమి కనిపించకపోవడంతో తిరిగి రాయి వద్దకు వస్తాడు. మళ్లీ పులి గాండ్రింపు వినరావడంతో తిరిగి గాలిస్తాడు. అప్పుడు కూడా ఎలాంటి జంతువు కనిపించలేదు. అదే సమయంలో రామశబ్దం రావడంతో చేతులు జోడించి ఆ అద ృశ్యమూర్తిని ప్రార్థిస్తాడు. ధ్యానం చేస్తే దర్శనమిస్తానని ఆ మూర్తి స్వరం వినిపిస్తుంది. దీంతో రాజు అక్కడ ఏకాగ్రతతో ధ్యానం చేస్తాడు. కొద్దిసేపటికి ఇక లే నాయనా అంటూ స్వరం వినిపించడంతో రాజు కళ్లు తెరిచి ఆ శబ్దం వచ్చిన చోట వెతకగా ధ్యానాంజ నేయస్వామి విగ్రహం లభ్యమైంది.

పరమానందభరితుడ్కైన రాజు ఆ విగ్రహానికి పూజలు చేసి కోటకు తిరిగి వెళ్లిపోతాడు. ఆ రాత్రి కలలో స్వామివారు అతనికి ప్రత్యక్షమై తనకు ఆలయం నిర్మించమని ఆదేశిస్తారు. స్వామి అనుజ్ఞ ప్రకారం ఆలయాన్ని నిర్మించినట్టు చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. స్వామివారిని అనంతరం కాకతీయ రాజులందరూ ఇష్టదైవంగా పూజించడంతో క్షేత్ర మహిమ అన్ని ప్రాంతాలకు వ్యాపించడంతో భక్తులు వేల సంఖ్యలో స్వామి దర్శనానికి వచ్చేవారు.

స్వామివారే హెచ్చరించారు..

17వ శతాబ్దంలో గోల్కొండ సామ్రాజ్యాన్ని మొగల్ పాలకుడు ఔరంగజేబ్ స్వాధీనం చేసుకున్నాడు. అతని సైన్యంలోని కొందరు ధ్యానాంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకొని ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు యత్నించారు. అయితే స్వామి దివ్యశక్తితో వారు విజయం సాధించలేకపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఔరంగజేబ్

### సంకీర్తన

స్వయంగా దాడికి దిగాడు. ఈ క్రమంలో ఆలయం వద్దకు చేరుకోగా ఆలయం నుంచి పెద్ద స్వరంతో 'మందిర్ తోడ్‌నా హైతో పహలె తుమ్ కరో మన్‌ఘట్'(ఆలయాన్ని ధ్వంసం చేయాలనుకుంటే మనస్సును గట్టిగా చేసుకో) అని పలికింది. దీంతో ఔరంగజేబ్ తనకు కనపడమని కోరగా తాటిచెట్టు కంటే ఎత్తైన రూపం కనిపించడంతో అతను భీతిల్లి వెనుదిరిగాడు. కరో మన్‌ఘట్ అన్న పేరే కర్మన్‌ఘాట్‌గా మారింది.

నిత్యపూజలు

స్వామివారి ఆలయంలో నిత్యపూజలు జరుగుతుంటాయి. రోజూ వందలాది మంది భక్తులు స్వామి వారి దర్శనం కోసం వస్తుంటారు. ఈ ఆలయ ప్రాంగణంలో పలు ఉపాలయాలను నిర్మించారు.

ప్రశాంతమైన వాతా వరణంలో వుండే ఆలయంలో స్వామివారి మూలవిరాట్ విగ్రహాన్ని దర్శించుకుంటే మనసుకు ప్రశాంతత చేకూరు తుంది. కొత్తగా కొనుగోలు చేసిన మోటార్ వాహనాలకు ఇక్కడ పూజ చేయిం చడం సంప్రదాయం. నిత్యం అనేక వాహనాలకు శకట పూజ జరుగుతుంది.

ఇలా చేరుకోవచ్చు

హైదరాబాద్ నగరంలోని ఇన్నర్ రింగ్‌రోడ్డు సమీపంలో ఆలయం వుంది.

దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్‌ల నుంచి చేరుకోవచ్చు.

మీర్‌పేట్, జిల్లెల్లగూడ, నాదర్‌గుల్, ఆర్.ఎన్.రెడ్డినగర్...తదితర శివారు ప్రాంతాలకు వెళ్లే సిటీ సర్వీసులు కర్మన్‌ఘాట్ మీదుగానే వెళుతాయి.

# కమ్యూనిటీ భవనం కోసం వినతి



ఎంపిపికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండలం అంబేద్కర్ కాలనీలో కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని గొలుగొండ సర్పంచ్ కసిపల్లి బుజ్జి శుక్రవారం గొలుగొండ ఎంపిపి గజ్జలపు మణికుమారికి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కాలనీలో సుమారు 800 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఏ చిన్న శుభకార్యం చేసుకోవాలన్న, డ్వాక్రా గ్రూపు సభ్యుల సమావేశం పెట్టుకోవాలన్నా, గ్రామసభ నిర్వహించు కోవాలన్న ఎటువంటి కమ్యూనిటీ భవనం లేకపోవడంతో అనేక ఇబ్బందులు వస్తున్నా యన్నారు. కావున కాలనీలో కమ్యూనిటీ భవనాన్ని మంజూరు చేయాలని కోరారు.

### 2019-2020 మరియు 2020-2021 సంవత్సరములకు సంబంధించి

# జరిగిన పనులపై సామాజిక తనిఖీ



భీమునిపట్నం (విజయభానున్యూస్) : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో బాగంగా...

2019-2020 మరియు 2020-2021 సంవత్సరములకు సంబంధించి జరిగిన పనులపై సామాజిక తనిఖీ బహిరంగ విచారణ శుక్రవారం జరిగింది దీనికి మండల అధ్యక్షులు డి వి ఎస్ రాజు వాసు రాజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పసగాడ వెంకట రమణ సోషల్ ఆడిట్ డిప్యూటీ కమిషనర్ మల్లికార్జున రావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సందీప్ అడిషనల్ పి డి శ్రీనివాస్ కుమార్ డివిఓ పూర్ణిమా దేవి, ఎపిడి ఆంజనేయులు ఎంసిసి స్టాఫ్ మరియు ఫీల్డ్ అసి స్టెంట్ లు పాల్గొన్నారు.

# పత్రికలు ప్రజలుకు ప్రభుత్వానికి మధ్య వారిధిలు

## పరవాడ సిఐ పెదిరెడ్ల ఈశ్వరావు




పరవాడ : వార్త పత్రికలు ప్రజలుకు ప్రభుత్వానికి మద్యవారిధిలాంటివి అని పరవాడ సర్కిల్ ఇన్స్ పైక్టర్ పెదిరెడ్ల ఈశ్వరావు పేర్కొన్నారు.శుక్రవారం సమాజహిత నూతన క్యాలెండర్ 2022ను అవిష్కరణకు ముఖ్య అతిథిగా అయన పాల్గోనీ అయన చేతులు మీదగా సమాజహిత నూతన క్యాలెండర్ ను అవిష్కరించారు. అనంతరము అయన మాట్లాడుతూ ప్రజలుకు ప్రభుత్వానికి మద్యవారిధిలా పనిచేయడానికి పత్రికలు ఎంతో దోహదపడుతాయనీ పేర్కొన్నారు. నిజాలు నిర్భయంగా వ్రాయడములో సమాజహిత పత్రిక కూడా ఒకటీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పరవాడఎస్ ఐలు రమేష్ , రమణారావు,సురేష్ మరియు పరవాడ న్యూ ప్రెస్ క్లబ్ అద్యక్షులు లాలం కృష్ణారావు, సెక్ర్యటరీ పి.యస్ .నాయుడు,కె.రామకృష్ణ ,పి. అక్కునాయుడు తథితర్లు పాల్గోన్నారు.

# విజయరాంపురం గ్రావెల్ మాఫియాపై

## చర్యలు చేపడుతాం : - మైనింగ్ ఎడిరాజు వెల్లడి



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలము పెదమూషిడీవాడ పంచాయితీ పరిధి విజయరాంపురం గ్రామానికీ అనుకొని ఉన్న చెరువులో అనాధికారికంగా గ్రావెల్ తవ్వితున్న వారి పై చర్యలు తీసుకుంటామనీ మైన్స్ ఏడి రాజు పేర్కొన్నారు.పరవాడ మండలము పెదముషిడివాడ పంచాయితీ పరిధిలో గల విజయరాంపురం గ్రామానికి చెందిన నల్లసురీడు చెరువులును కోల్లగొడుతూ లక్షలరూపాయాలు సంపాదిస్తున్నాడు. గతంలో గత మైన్స్ ఎడీ ప్రతాప్ రెడ్డి ఈనల్లసురీడు గ్రావెల్ మాఫియాకు చెక్ పెడుతూ సుమారు1,72,000 అపరాధ రుసుము విదించిన సంగతి అందరికీ తెలీసిందే.. ఈయన హయంలో సుమారు రెండుసార్లు నల్లసురీడు పై ఉక్కుపాదం మోపి అపరాధరుసుము విదించారు. అయన సరే నల్ల సురీడు బుద్దిలో ఏమార్పు రాలే దు.ఇంతలోనే అయన వేరే జిల్లాకు వెళ్ళిపోవుటం మరల అయన స్దానంలోనికి నూతన మైన్స్ ఎడి గా రాజురావడం జరిగింది. ఇంతలోనేఈ నల్లసురీడు కన్ను విజయరాంపురంలో గల నల్లచెరువు మరియు ఎర్ర చెరువుపై పడింది.ఇదే అదునుగా చూసుకోని చెరువులును కొల్లగొట్టి లక్షలుజేబులు వేసుకుంటున్నారు. క్రిందస్దాయి అదికార్లుకు తిలోపాపం తలోపిడెకుడు అనే చందగా విజయరాంపురంలో నల్లసురీడుహల్ చల్ చేస్తున్నాడు అనే విమర్శిలు వినిపిస్తున్నాయి. పెదముషిడివాడ పంచాయితీ విజయరాంపురంలో జరుగుతున్న ఈగ్రావెల్ మాఫియాపై మైన్స్ ఎడి రాజును వివరణ కోరగా విజయరాంపురంలో జరుగుతున్న గ్రావెల్ మాఫియా నా దృష్టికి వచ్చీందనీ ఈ అనాధికార చెరువు గ్రావెల్ మాఫియా పై విచారణచేపట్టీ చర్యలు తీసుకుంటామనీ ఈసందర్భంగా అయన తెలిపారు.

# గాజువాక అసెంబ్లీ నియోజక వర్గ అభివృద్ధిపై సమీక్షించిన మంత్రివర్యులు




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గాజువాక అసెంబ్లీ నియోజక వర్గ అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలక్టర్ డాక్టర్ ఎ. మాలికార్జున రావు, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ, శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, శుక్రవారం జిల్లా ప్రజాపరిషత్ లోని సమావేశ మందిరంలో గాజువాక అసెంబ్లీ నియోజక వర్గంను అభివృద్ధి చేయుటకు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ జివిఎంసి పరిధిలోని అసెంబ్లీ వారీగా అభివృద్ధిపై సమీక్షించి అసెంబ్లీలో గాజువాక పరిధిలో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందనితెలిపారు. ఈ సమీక్షా సమావేశంలోని నియోజక వర్గంలోని సమస్యలను శాసన సభ్యులతో పాటూ, కార్పొరేటర్లు, జెడ్పిటిసి సభ్యులు ప్రధాన సమస్యలైన స్టీల్ ప్లాంట్ నకు భూములిచ్చిన రైతుకు ఉద్యోగం కల్పిస్తామని చెప్పారని, చాల మంది ఆర్. కార్డులు వుండి ఉద్యోగాలు రాక కొందరు వయసుపై బడి ఉద్యోగం పొందలేకపోయారని మిగిలిన వారికి ఎప్పుడు ఉద్యోగం వస్తుందో తెలియక ఆందోళనలో ఉన్నామని, ప్లాంట్ కు ఆర్. కార్డులు ఉన్నాయని, వారికి ఉద్యోగం కల్పించాలని తెలుపగా, స్టీల్ ప్లాంట్ లో ఆర్. కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పిస్తామని యాజమాన్యం తెలిపారు. గంగవరం పోర్టులో రోడ్లు, కాలువలు, విద్యుత్ దీపాలు సరిగా లేవని వాటిని నిర్మించాలని కోరారు. దిబ్బపాలెం, గంగవరంలో అమలు చేస్తున్న పలు అభివృద్ధి పనులను గంగవరం రోడ్డు అధికారులు వివరించారు.

ప్రభుత్వం తరుపున ఇప్పటి వరకు నిర్మించిన ఇళ్ళు, పంపిణీ చేసిన ఇళ్ళు, ఇంకా ఇవ్వవలసిన ఇళ్ళను వివరించారు. రాష్ట్ర మంత్రివర్యులు 100 చదరపు అడుగుల ఇళ్ళ నిర్మించుకుంటున్న వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని పట్టణ ప్రణాళిక అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కమిషనర్ కు తెలిపారు. నగర మేయర్ మాట్లాడుతూ అసెంబ్లీ వారీగా సమీక్షించడం వలన వార్డు సమస్యలతో పాటు నియోజక వర్గం సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. జిల్లా కలక్టర్ మాట్లాడుతూ గాజువాక అసెంబ్లీలో ఉన్న ప్రతి సమస్యను ఆయా అధికారులతో సమీక్షించి పరిష్కారం అయ్యేలా చూస్తామని తెలియజేశారు. స్పోర్ట్స్ స్టేడియం, షాదీఖానా నిర్మాణం, కణితి రోడ్ ను ఆర్ బి నుండి జివియంసికి బదలాయించడం, యారాడ పార్కు అభివృద్ధి, కళ్యాణమండపం మంజూరు, రెండు రైతు బజార్లు మంజూరు, రోడ్ల పరిస్థితులు, జిల్లా పరిషత్ పాఠశాలలను జివియంసిలో కలపడం, గెడ్డల ముంపు సమస్యలు పై చర్చించారు. మంత్రి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టరు సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ గాజువాక అసెంబ్లీలో ఉన్న సమస్యలను శాసన సభ్యులు, కార్పొరేటర్లు, జెడ్.పి.టి.సి సభ్యులు తెలిపిన ప్రతీ అంశం పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలక్టర్లు, ట్రైనీ అసిస్టెంట్ కలక్టరు, జోనల్ కమిషనర్ శ్రీధర్, గాజువాక నియోజక వర్గంలో ఉన్న కార్పొరేటర్లు, జెడ్.పి.టి.సి. సభ్యులు, జిల్లా ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బోర్లు మంజూరు

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలకు నీటి సదుపాయం కల్పించేందుకు వీలుగా ఒక్కొక్క కాలనీకి ప్రభుత్వం 5లక్షల రూపాయలను మంజూరు చేసింది. మాకవరపాలెం మండలంలో 32 లేఅవుట్ల ఉండగా వీటిలో 18 లేఅవుట్‌లకు 5లక్షల రూపాయల చొప్పున మంజూరు చేసినట్లు తాగునీటి సరఫరా విభాగం ఎఇఇ రాజేష్ తెలిపారు. ఈ నిధులతో తాత్కాలికంగా ఇళ్ల నిర్మాణాలకు నీటి సదుపాయం కల్పించ నున్నట్లు ఆయన తెలిపారు. మంజూరైన 18 కాలనీల్లో కొండల అగ్రహారం, జి.కోడూరు, పిపి.అగ్రహారం లేఅవుట్‌లు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు.


# మన్యసీమ లో అతిపెద్ద పిరమిడ్ నిర్మాణానికి చర్యలు

## బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ

అనంతగిరి (విజయభానున్యూస్) : గుమ్మకొట, పంచాయతీ పూతికవలసలోని జ్ఞానకేంద్రం వద్ద, అతిపెద్ద నిర్మాణానికి చర్యలు చేపట్టే సంకల్పంలో ఉన్నామని బ్రహ్మర్షి పత్రీజీ అన్నారు మండలంలోని గుమ్మ కోట పంచాయతీ పూతికవలసగ్రామం లో ప్రకృతి వ్యాలీ లోని 3వ, రోజు కార్యక్రమంలో మహర్షి పత్రీజీ వేణుగానం తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు అలాగే జ్ఞాన కేంద్రంనకు వచ్చినవారికి మధ్యాహ్నం పత్రీజీ స్వయంగా తన చేతులతో వడ్డన చేశారు. ఉత్తరాంధ్ర నుంచి అతి పెద్ద ఎత్తున కేంద్రానికి చేరుకున్నారు ప్రాంగణంలో ఉత్సాహం నింపడానికి క్రీడలు కూడా నిర్వహించారు వాలీబాల్, షటిల్,క్రీడలు నిర్వహించారు. అనంతరం ఫెస్టివల్ టాబ్లెట్. గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఈ 12,టాబ్లెట్లు పద్ధతిలో ఆచరించినట్లయితే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సభ్యులు, తులసి, రాయగజపతి రాజు ,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఉద్యమానికి టీడీపి మద్దతు

## వియ్యపు చిన్న



పరవాడ (విజయభాను న్యూస్) : ద్యోగులు చేస్తున్న ఉ ధ్య వం పో రా టా ని కి తెలుగుదేశంపార్టీ పూర్తిగా మద్దతుకు ప్రకటిస్తుందని పరవాడ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. తమ హక్కులకోసం న్యాయ బద్దంగా శాంతి యుతంగా నిరశన తెలపడం నేరం ఎలా అవుతుందని అన్నారు. ప్రజాస్వామ్యదేశంలో రాజ్యాంగం కల్పించిన హక్కును హరించే అధికారం మీకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంపై ఏమాత్రం గౌరవం ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను నిర్భందించడం ఆపాలని డిమాండ్ చేసారు.వారంలో సిపిఎస్ రద్దుచేస్తానని మాటఇచ్చి ఇప్పుడు మడమతిప్పారని,పీఆర్సీ ఇచ్చి మాటతప్పారని అన్నారు.అన్ని భరించిన ఉద్యోగులు తమకు న్యాయం చేయాలని,తమ డిమాండ్లు పరిష్కరించాలని రోడ్లెక్కితే పోలీసుల్ని ఉసిగొల్పి ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసారని మండిపడ్డారు. ఉద్యోగుల శాంతియుత న్యాయమైన ఉద్యమానికి తెలుగు దేశంపార్టీ సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా టీడీపి మండలపార్టీ అధ్యక్షులు చిన్నా తెలిపారు.

### ఆర్.కొత్తూరు గ్రామాన్ని

# నాతవరం మండలంలో విలీనం చేయాలి

## పాడేరు ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్‌కు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం ఆర్.కొత్తూరు గ్రామాన్ని నాతవరం మండలంలో విలీనం చేయాలని శుక్రవారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, సబ్ కలెక్టర్ అభిషేక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుర్ల కన్నయ్య నాయుడు, వైసిపి నాయుకులు గాడి అచ్చిరాజు, సీపీఎం నాయకులు యామల అప్పల నాయుడు, అదిగర్ల రాజు, టిడిపి నాయకులు రొంగల గోవిందు, రెడ్డి నాయుడు, అంకంరెడ్డి అప్పలనాయుడు, పోలుపర్తి శ్రీను, అవుగడ్డి నానాజీ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్‌జిఓ సమ్మెకు మా మద్దతు లేదు

## వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి




అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : 11వ పి.ఆర్.సి సాధన సమితి తలపెట్టిన సమ్మెకు తమ మద్దతు లేదని వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రదాన కార్యదర్శి గెత్తం శ్రీనివాసరావు చెప్పారు. శుక్రవారం నాడు విశాఖనగరం పలు డిపోల్లో వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, రాష్ట్ర కమిటి సభ్యులు పర్యటించి సమ్మెపై తమ విధి విధానాలను ప్రజా రవాణా శాఖ ఉద్యోగులకు వివరించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ పి.ఆర్.సి సాధన సమితి సమ్మెపై ఇచ్చిన డిమాండ్లు లో ప్రజా రవాణా శాఖ ఉద్యోగులకు సంబంధించి ఒక్క డిమాండ్ లేకపోవడం, గడిచిన రెండు సంవత్సరాలుగా గుర్తికురాని ప్రజా రవాణా శాఖ ఉద్యోగులు ఇప్పుడు గుర్తికు వచ్చారా అని ప్రశ్నించారు. ఎన్.జి.ఓ అవసరాలకు ప్రజా రవాణా శాఖ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తారా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం కార్మికులుగా ఉన్న మమ్మల్ని ప్రభుత్వం లో విలీనం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగులుగా చేశారు. మాకు మెరుగైన వేతన సవరణ, ఓల్డ్ పెన్షన్, 2004 తరువాత సి.పి.ఎస్ మొదలగు లబ్ది చేకూరుస్తారని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై మాకు పూర్తి నమ్మకం ఉంది. ఆర్టీసీ లో కొన్ని సంఘాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఖండింస్తున్నామని అయిన పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జోనల్ అధ్యక్షుడు ఎ.వి.వి.ఎస్. నారాయణ, జిల్లా అధ్యక్షుడు జి.పి.రావు, జిల్లా ప్రచార కార్యదర్శి సి.ఎహ్.అప్పలరెడ్డి, నాయకులు ఎం.చంద్ర రావు, పి.ఎస్.ఎన్. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కారం చేయాలి

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల గేటు ముందు ధర్నా




అరకులోయ (విజయభాను న్యూస్) మండలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వ ర్యంలో కళాశాల గేటు ముందు శుక్రవారం ధర్నా నిర్వహించరు

అరకు వేలి నియోజకవర్గ పరిధిలోని డిగ్రీ కళాశాలలో అనేక మారుమూల ప్రాంతాల నుంచి సుమారు 1500,మంది, విద్యార్థిని విద్యార్థు.విద్యానాభ్యశిస్తున్నారు కళాశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేదు, తరగతి గదులు వసతి సరిపోవటం లేదు ఎప్పుడో 50, సంవత్సరం, క్రితం ,నిర్మాణం చేసిన భవనంలో తరగతులు జరుగుతునాయి. ఈ భవనములో విద్యా నంబ్యశించాలి వర్షాకాలం బికిబికు మంటూ రోజులు గడపాలని , గతంలో స్లాబ్ పెచ్చు ఉడీ పడింది ఒక విద్యార్థి కి తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగిందానరు ప్రభుత్వానికి అధికారులకు ఎన్ని మార్లు తెలియజేయడం జరిగింది, ఇప్పటివరకు కూడా చీమ కూటింత స్పందన లేదనారు పాత భవనం కావడంతో ఎప్పుడు కూలి పడిపోతుందో విద్యార్థిని విద్యార్థులు భయ్య ఆందోళన చెందుతున్నారు, ఈ భవనము 50 సంవత్సరాల క్రితం నిర్మించిన భవనంలో తరగతి గదులు గా,నిర్వహించడం జరుగుతుంది కూలిపోయిన భవనాన్ని మరమ్మతులు చేసి విద్యార్థిని విద్యార్థులకు ప్రాణనష్టాన్ని కాపాడాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలోశుక్రవారం అధికారులు తెలియజేసమన్నారు . ఇప్పటివరకు కూడా స్పందన లేదు, మహిళ వసతి గృహంలో ప్రహరి గోడ నిర్మించాలని, మహిళా డిగ్రీ కళాశాల నూతన భవనం నిర్మాణం పూర్తి చేసి భవనం ప్రారంభం చేయాలని, విద్యార్థులకు పెంచిన ఫీజులు తగ్గించాలని, టిచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ నియమించాలి, మంచినీరు మరుగుదొడ్లు సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చెస్తునమానరు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పి. సరేంద్ర ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు , కోడా సిమోన్ సహాయ కార్యదర్శి ఏంజెల్ రావు ఎస్ఎఫ్ఐ నాయకులు బాలు , శ్రీనివాస రావు, బాబురావు విద్యార్థిని విద్యార్థులు శైలజ, సౌజన్య, లావణ్య, మహేష్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సలహా మండలి సమావేశం

## గబ్బాడ ఆర్బీకే లో పాల్గొన్న ఏడిఏ, ఏఓ డి.అప్పారావు



నర్సీపట్నం (విజయభాను న్యూస్) : గబ్బాడ రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం గ్రామ స్థాయిలో వ్యవసాయ సలహా కమిటి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ కే శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ వరి మాగానుల్లో అపరాల సాగు మరియు నువ్వుల సాగు గూర్చిన విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. రసం పీల్చు పురుగుల నివారణ కొరకు ఇమిడక్లోప్రిడ్ మందుతో , తెగుల్ల నివారణకు కాప్టన్ మందుతో విత్తన శుద్ధి చేసుకోవాలని సుచించడమైనది. అపరాలలో చిత్తపురుగుల నివారణకు వెపనూనె , తెల్ల దోమ నివారణకు మోనోక్రోటోఫాస్ మందును పిచికారి చేసుకోవాలని సుచించ డమైనది.రైతు ధాన్యం అమ్మేటప్పుడు తేమ శాతం 17 కన్నా తక్కువుగా ఉండేలా చూసుకోవాలని అలాగే ధాన్యం అమ్మధలుచుకున్న రైతులు రైతు భరోసా కేంద్రం వద్ద తెలియజేయాలనీ ఆయన రైతులకు సూచించడం జరిగింది. రైతు భరోసా కేంద్రాల ద్వారా వ్యవసాయానికి సంబంధించి అనేక సేవలు అందుబాటులో ఉన్నాయని వాటిని రైతులు సధ్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది. అలాగే ప్రభుత్వం వ్యవసాయం లో రైతుల సందేహాలను తీర్చడం కోసం ఆర్బీకే ఛానల్ నీ ప్రారంభించడం జరిగిందని స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్క రైతు యూట్యూబ్ లో ఈ చానల్ నీ సబ్స్క్రైబ్ చేసుకోవడం ద్వారా శాస్త్రవేత్తలు చెప్పే అన్నీ పంటల లో వచ్చే చీడపీడలు, పంట అధిక దిగుబడి కొరకు తీసుకోవాల్సిన మెలుకువల గురుంచి తెలుసుకోవచ్చని రైతులకు తెలియజేశారు. అలాగే ఆర్బీకే ల ద్వారా అన్నీ రకాల జీవన ఎరువులు కూడా 50% సబ్సిడీ లో అందుబాటులో ఉన్నాయని వీటిని రైతులు సధ్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ మకిరెడ్డి తాతమ్మగారు , వ్యవసాయసలహా కమిటి సభ్యులు, గ్రామ రైతులు, విఏఏ వెంకట రమణ పాల్గొనడం జరిగింది.

# కాఫీ ప్లాంటేషన్ మలుపు రోడ్డు మంజూరు, నిర్మాణం



రహదారి పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ జెడ్పీటీసీ గంగరాజు

అనంతగిరి (విజయభాను న్యూస్) : మండలం లోని ఎగువశోభ పరిధిలో కాఫీ ప్లాంటేషన్ మలుపు రోడ్డు మంజూరు, నిర్మాణం. ఈ సందర్భంగా అనంతగిరి జడ్పీటీసీ దీసరి. గంగరాజు మాట్లాడుతూ ఎగవశోభ పంచాయతీ పరిధిలో గల మర్ధగుడ కాఫీ ప్లాంటేషన్ నుండి జాముగుడ కమలపూరం, పూలగుడ, మీదుగా ఎగువశోభకు వెళ్ళే రోడ్డు కాఫీ ప్లాంటేషన్ మలుపు వద్ద వాహనాలు వెళుటకు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల భవనాలు, అంగన్వాడీ భవనాలు, చెక్ డామ్ లు, గ్రామంలో సి,సి రోడ్లు మంజూరై మెటీరియల్ వెళ్ళక అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి కాఫీ ప్లాంటేషన్ మలుపు విస్తరణ పనులు చేసి రోడ్డు నిర్మాణం చెయుట నిమిత్తం ఇంజనీరింగ్ అధికారులతో ఎస్టిమేషన్ వేయించి, జిల్లా పరిషత్ కు ప్రతిపాదనలకు పంపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎగువశోభ సర్పంచ్ కొర్ర.సింహాద్రి,అనంతగిరి ట్రైబుల్ వెల్ఫర్ ఎ.ఇ నాగభూషన్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సంధ్య, వార్డుమెంబర్ సోమేల. మద్దు, సాగర.రాజు, సాగర.మద్దు, సోమేల. గురుమూర్తి, ప్రసాద్, దేవదాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లుపిన్ సేవలు అభినందనీయం

## ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్





పరవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖనగర మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 85 వ వార్డ్ మంత్రిపాలెం గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు లూపిన్ ఫౌండేషన్ కలిసి అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవనాన్ని 5 లక్షల సి.ఎస్.ఆర్. నిధులతో అభివృద్ధి చేసిన ఈ భవనాన్ని పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ ప్రారంభించారు. లుపిన్ ఫౌండేషన్ వారు చేస్తున్న సేవలను ఎమ్మెల్యే అధీప్‌రాజ్ అభినందించారు. లుపిన్ ఫౌండే షన్ వారు ఈ కార్యక్రమానికి డి.వెంకట నారాయణ అధ్యక్షత వహించారు. అంగనవాడీ భవనం లో పిల్లలకు ఉపయోగకరమైన టిఎల్ ఎమ్ పెయింటింగ్ మరియు బిల్డింగ్ పెయింటింగ్, కండిషన్ లో ఉన్న ఫాన్స్ మరియు లైట్స్, రన్నింగ్ వాటర్ విత్ సింటెక్స్, ఫ్లోరింగ్ విత్ టైల్స్, బాయ్స్ మరియు గర్ల్స్ కి వేరు వేరు మరుగుదొడ్లు బ్లాక్స్ మొదలగు పనులను అభివృద్ధి చేశారు. భవిషత్తు లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. లుపిన్ ఫౌండేషన్ వారు చేస్తున్న సేవలు అనగా హెల్త్, ఎడ్యుకేషన్, అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణం, మహిళా సాధికారత, వెటర్నరీ మొదలగు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పి.ఎస్. రాజు, రాష్ట్ర సి. ఇ. సి. సభ్యులు పైల శ్రీనివాసరావు, శ్రీనివాస్ (సీనియర్ మేనేజర్, హెచ్ అర్ లుఫిన్ ), కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్, రీజనల్ జాయింట్ డైరెక్టర్ చిన్నమయి దేవి ,సిడిపిఒ కుమారి ,79 వ వార్డు ఇంఛార్జి గండ్రెడ్డి మహాలక్ష్మి నాయుడు, పచ్చికొరు రమణ మూర్తి, గంగరాజు, ముసిలి నాయుడు, ప్రసాద్, సూరిబాబు, గొల్లవెల్లి శ్రీను, సుందరపు అప్పారావు, సుందరపు శ్రీను, ప్రకాష్, నర్సింగ్ మరియు గ్రామ ప్రజలు, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వనదుర్గమ్మ వారి ఆలయంలో

# ఘనంగా చండీ హెూమం



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యాహ వచనం,అమ్మవారికి మూల, మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను ఆలయ ఉప ప్రధాన అర్చకులు ఇంద్రగంటి.నరసింహమూర్తి, అర్చకులు నాగాభట్ల.కామేశ్వర శర్మ, చల్లపల్లి. ప్రసాద్ శర్మ,చిట్టెం. వాసు,చిట్టెం. నగేష్, కూచిభట్ల.ప్రసాద్ మరియు వేద పండితులు, అర్చకులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదములు అందజేశారు.

# లోదొడ్డి గ్రామంలో వెళ్లనివకుండా పోలీసుల నిర్బంధంలో

# మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు టీడీపీ నిజనిర్ధారణ కమిటీ బృందం

## బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడతాం





పాడేరు (విజయభాను న్యూస్) : రంపచోడవరం నియోజకవర్గం రాజవోమంగి మండలం లోదొడ్డి పంచాయితీలో గత రెండు రోజుల క్రితం కల్తీ జిలుగు కల్లు తాగి ఐదు గురు గిరిజనులు మరణించడం జరిగింది తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిజనిర్ధారణ కమిటీ బృందం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అధ్వర్యంలో రంపచోడవరం నియోజకవర్గం రాజవోమంగి మండలంలో లోదొడ్డి గ్రామంలో పర్యటనకు వెళుతుండగా మార్గం మధ్యలో ఉదయం తొమ్మిది గంటల నుండి పోలీసులు లోద్దొడి గ్రామానికి వెళ్లకుండా నిజనిర్ధరణ కమిటి బృందానికి నిర్భందించారు దీనికి నిరసనగా రోడ్డు మీద కూర్చుని నిరశన తెలిపారు ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ లోదొడ్డి గ్రామంలో చనిపోయిన ఐదు గురు గిరిజనులకు న్యాయం చేయాలని నష్టపోయిన గిరిజనుల కుటుంబానికీ పరామర్శించడానికి వెళుతున్నా నిజనిర్ధారణ కమిటీ బృందని అడ్డుకోవటం చాలా దుర్మార్గమైన చర్య అని నష్టపోయిన కుటుంబాలకు 25 లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని మరణించిన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నిజనిర్ధారణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేలు గిడ్డి ఈశ్వరి, వంతాల రాజేశ్వరి,నిమ్మక జయకృష్ణ, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు సివేరి దొన్నుదోర, మాజీ జిసిసి చైర్మన్ ఎంవీవీ ప్రసాద్,టీడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, టీడిపి రాష్ట్ర మహిళ కార్యదర్శి బొర్రా విజయరాణి,టీడిపి సీనియర్ నాయకులు శ్రీకాంత్, కోడా సురేష్ కుమార్,ఎంపిటిసిలు పెద్దిరాజు, సర్పంచ్లు బాకురు వెంకటరమణ రాజు, పాంగి పాండురంగ స్వామి మాజీ జెడ్పీటీసీ సాగర సుబ్బారావు టీడీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ అమ్మవద్దు



విశాఖపట్నం : స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ నిరాహారదీక్షలు 309రోజుకి దీక్షలు చేరుకున్నాయి. హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు దొమ్మేటి అప్పారావు నాయకత్వంలో దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పా రావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. అలాగే ఇతర ప్రభుత్వరంగ పరిశ్రమల అమ్మటం కాని, డిజ్ఇన్‌వెస్ట్‌మెంట్ కాని చేయరాదని కోరారు. ప్రభుత్వరంగంలో ప్రజలకు ఉపాధి సామాజిక న్యాయం లభిస్తుందని అటువంటి ప్రభుత్వరంగ పరిశ్రమలను అమ్మటం దేశ ద్రోహమని అన్నారు. కనుక ప్రభుత్వం ఇటువంటి తప్పుడు ఆలోచనను మానుకొని ప్రభుత్వరంగాన్ని మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జి. సత్యారావు, కోన రమణ, వై. అమ్మోరు, ఎస్. శ్రీరాములు, ఓ. అప్పలరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణను వ్యతిరేకిస్తు కోటి సంతకాల సేకరణ




గాజువాక : (విజయభాను న్యూస్ ): స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణను వ్యతిరేకిస్తు ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం 58వ వార్డు గుల్లలపాలెం, 61వ వార్డు మల్కాపురంలో నిర్వహించారు. ములగాడ వద్ద జరిగిన కార్యక్రమంలో ఐద్వా మల్కాపురం జోన్ నాయకురాలు ఆర్. విమల మాట్లాడుతూ ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటీ కరణ చేయాలని కేంద్రం నిర్ణయించటం చాలా బాధాకరమన్నారు. స్టీల్‌ప్లాంట్ ను ఐక్యంగా కాపాడకుంటామని,కేంద్రం ప్రభుత్వం పోరాడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో ఐద్వా మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి నెలలో ఏ ఉద్యోగికైనా జీతం తగ్గిందా

- రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు ఉద్యోగులకు ప్రశ్న
- ముఖ్యమంత్రిపై వ్యంగ్య వ్యాఖ్యలు మానాలని హితవు - పాల్గొన్న ఎమ్మెల్యే, చైర్పర్సన్ ఆదిలక్ష్మి



నర్సీపట్నం (విజయభాను న్యూస్) : ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్యోగులకు జీతం తగ్గింది అనే ప్రచారం, చర్చ జరుగుతున్నాయనీ. ఫిబ్రవరి ఒకటో తారీఖున అందరి ఉద్యోగులకు వారి ఖాతాల్లో వేసిన జీతాల్లో ఏ ఒక్కరికైనా జీతం తగ్గిందా... అని ప్రశ్నించారు రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు. శుక్రవారం విశాఖపట్నం జిల్లా నర్సీపట్నంలో ఒక ప్రైవేటు కార్యక్రమానికి తన అను చరగణంతో హాజరయ్యారు. ఈ సందర్భంగా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ దంపతులు ద్వారా ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగులకు జీతాలు తగ్గక పోయినా ఆందోళన చేయడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రిపై వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. దీనివల్ల తామంతా బాధపడు తున్నామన్నారు. సమావేశంలో నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, జి ఎన్ ఆర్, వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, కొంతమంది కౌన్సిలర్లు, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

# 13 లక్షల నిధులతో సీసీ రోడ్డు శంకుస్థాపన



సబ్బవరం (విజయభాను న్యూస్) : : మండలంలోని సబ్బవరం గ్రామపంచాయతీ నిధులతో ముగ్గురు వార్డ్ నెంబర్లు నిధులతో సుమారు 13 లక్షలు సి సి రోడ్డు సాయి నగర్ కోకో కోల సత్య నారాయణ ఇంటి దగ్గర నుంచి గొంప దేవుడు బాబు ఇంటి వరకు సి సి రోడ్డు శుక్రవారం శంకుస్థాపన జరిగింది. సర్పంచ్ ప్రసాదరావు ముఖ్య అతిథిగా పాల్గొని సి సి రోడ్డు శంకుస్థాపన చేసి ప్రారంభించారు.

మూడో వార్డు మెంబర్ కర్రి బాబు రెండో వార్డు నెంబర్ తాటిపాముల శేఖర్ ఐదో వార్డ్ చిత్రాడ శ్రీను నిధులతో సాయి నగర్ కాలనీ పని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మండల లక్షణ, సెక్రెటరీ మహాలక్ష్మి నాయుడు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక చిన్నబజార్ లో అభయ ఆంజనేయ స్వామి దేవాలయం లో స్వామివారి విగ్రహాన్ని కూల్చిన విషయమై విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ధార్మిక సెల్ మరియు హిందూ సంఘాలు కలిసి శుక్రవారం నిరసన చేపట్టారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస ఆనంద సరస్వతి స్వామీజీ విచ్చేసి చూసి ఆవేదన చెందారు.దోషులను పట్టుకొని శిక్షించే విధంగా చేయాలని డిమాండ్ చేశారు ఈ విషయంలో పోలీసు వాళ్ళతో కూడా మాట్లాడి దానిమీద తక్షణమే చర్యలు తీసుకొని వారిని పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం విశ్వహిందూ పరిషత్ విశాఖ పట్నం కన్వీనర్ పూడిపెద్ద శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం ధార్మిక సెల్ కన్వీనర్ లయన్ సత్తరవు వాయునందనరావు, అదేవిధంగా ధార్మిక సెల్ స్టేట్ కో కన్వీనర్ విజయ శంకర్ పనేంద్ర విశ్వ హిందూ పరిషత్ లో సభ్యులు రామకృష్ణ, , గాయత్రి స్వామి, భారతీయ జనతా పార్టీ నాయకులు కోరాడ శంకర్రావు , గనివాడ పార్వతి పాల్గొన్నారు.

# గంజాయి స్మగ్లర్లు పరారీ

**1.కారు, రెండు ద్వీచక్ర వాహనాలు సీజ్**
**280 కిలోల గంజాయి స్వాధీనం,**
**నిందితుల కోసం గాలిస్తున్నా..**
**ఎస్ఈబిసిఐ...బృందం..**











పాడేరు (విజయభాను న్యూస్) : స్థానిక స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కు అందిన ముందస్తు సమాచారం మేరకు హుకుంపేట మండల పరిసర ప్రాంతాలలో గస్తీ నిర్వహించి తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఒక కారు రెండు ద్వీచక్ర వాహనాలను స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ అనిల్ కుమార్ బృందం పట్టుకొని తనిఖీ చేశారు. అందులో280 కిలోల గంజాయి తో కారు రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సంఘటన స్థలంలో నిందితులను విచారిస్తుండగా ఇద్దరు నిందితులు అక్కడికక్కడే పరారైనట్లు, స్థానిక ఎక్సైజ్ స్టేషన్ లో మరో ముగ్గురిని తరలించి విచారిస్తున్నట్లు ఆ నిందితులు( స్మగ్లర్లు) చాకచక్యంగా ఎన్ఫోర్స్మెంట్ బృందం నుండి తప్పించుకొని పరారయ్యారు. దీంతో సిఐ అనిల్ కుమార్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టిన ఫలితం లేకపోవడంతో వాహనాల ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో చేత చిక్కి స్టేషన్ దాకా వచ్చి నిందితులు పరవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ఉన్నత అధికారులు జోక్యం చేసుకుని విచారణ చేసే అవకాశం ఉందని పలు నిఘా వర్గాలు ద్వారా విశ్వాసనీయ సమాచారం తెలుస్తుంది. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సి ఐ అనిల్ కుమార్ సిబ్బంది నిర్లక్ష్యం వల్లే నిందితులు పరారైనట్లు ఉన్నత అధికారులకు నిఘా వర్గాలు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. దీనిపై ఉన్నత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడవలసిందే.!

# ఎమ్మెల్యే కన్నబాబురాజు సహకారంతో పూడిమడక అభివృద్ధి




అచ్యుతాపురం (విజయ భాను న్యూస్) : ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు ( కన్నబాబురాజు) సహకారంతో పూడిమడక గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నా మని సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ అన్నారు. ఎమ్మెల్యే కన్నబాబు రాజు ఆదేశాలుతో ఏపీఐఐసి జెడ్ఎం చొరవతో ఎఫ్ల్యూట్ ట్రీట్మెంట్ ప్లాంట్ వారు అందించిన గార్బేజ్ ట్రక్ ను సర్పంచ్ జెండా ఊపి శుక్రవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పారిశుధ్యంపై దృష్టి సారించామన్నారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోవిందరావు, వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యదర్శి పోలవరపు పారునాయుడు, ఉప సర్పంచ్ గంగిరి లక్ష్మి రవి , వైసిపి నాయకులు సూరాడ ధనరాజు , ఉమ్మిడి గంగయ్య , సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించే హక్కు లేదా..

## టీడీపీ శ్రేణులు ధ్వజం



టీడీపీ నాయకులు

కొయ్యూరు (విజయభాను న్యూస్) : : తూర్పుగోదావరి జిల్లా రాజవొమ్మంగి లోదొడ్డి గ్రామంలో కల్తీ కల్లు తాగి మరణించిన వారి కుటుంబాలకు పరమార్శిస్తూ వాస్తవాలు తెలుసుకోవడానికి వెళ్ళిన తెలుగు దేశం పార్టీ నిజనిర్ధారణ కమిటినీ పోలీసులు అరెస్టు చేశారు. వాస్తవాలు బయటకు రాకుండా అడ్డుకోవడం దేనికి సంకేతం. తెలుగు దేశం పార్టీ నాయకులు ఏమైనా విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వెలుతున్నారా? అని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఆపలేరని, బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, బాధితులకు న్యాయం జరిగే వరకూ తెలుగు దేశం పార్టీ పోరాడుతుందని నిజనిర్ధారణ కమిటి సభ్యులు గిడ్డి ఈశ్వరి, కిడారి శ్రావణ్‌కుమార్, ఎంవివి. ప్రసాద్, వంతల రాజేశ్వరి, నిమ్మక జయకృష్ణ, పాడేరు తెలుగు యువత కార్యదర్శి కురుజు శ్రీనుబాబు, కొయ్యూరు మండల కార్యదర్శి తోటా దొరబాబు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ సేవా పథకం ప్రతి విద్యాసంస్థకు ఆభరణం




ములగాడ : (విజయభాను న్యూస్): జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్ ) ప్రతి కళాశాలకు ఆభరణం వంటిదని , దాని పట్ల అంత దృష్టి పెట్టాలని ఎం. వి. ఆర్. కళాశాల సీనియర్ జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎస్. వి. కృష్ణ అన్నారు . స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల లోని జాతీయ సేవా పథక యూనిట్స్ ను శుక్రవారం ఆయన సందర్శించి, వలంటీర్లకు అభినందనలు తెలియజేశారు. వినూత్న కార్యక్రమాలతో సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథక యూనిట్లు అద్భుతంగా పని చేస్తున్నాయని ప్రశంసించారు.ఈ సందర్భంగా కృష్ణ ను జాతీయ సేవాపథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి శాలువాతో సత్కరించారు. పారిశ్రామిక ప్రాంతం గర్వించదగ్గ అధ్యాపకులు డా. కృష్ణ అని భాగ్యలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఆర్. కళాశాల యూనిట్ - 2 ప్రోగ్రాం జిల్లా ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం ఉదయం స్వచ్ఛ సర్వేక్షణ్ 2022 కార్యక్రమంలో భాగంగా నెహ్రూ నగర్ వాసులకు అవగాహన కార్యక్రమంలో గార్బేజ్ వుల్నెరిబుల్ పాయింట్‌ని గుర్తించి, ఆ చోటును శుభ్రం చేసి ముగ్గులు తో మెరగులు దిద్దారు. ఈ కార్యక్రమంలో 28 వార్డ్ శానిటరీ ఇనస్పెక్టర్ ఎస్.శ్రీనివాస్ రావు, సచివాలయం సెక్రటరిలు బి. స్వర్ణలత, ఎన్.వీరభద్రుడు,వి హెచ్.వేంస్రీ, ఎస్.అప్పలరాజు మరియు నెహ్రూ నగర్ వాస్తవ్యులు పాల్గొన్నారు.

# బాలికల పాఠశాలలో సందర్శించిన

## జిల్లా చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర




అరకులోయ (విజయభాను న్యూస్) నియోజకవర్గం లోని డుంబ్రిగుడ మండలం బాలికల పాఠశాలలో విశాఖపట్నం జిల్లాచైర్మన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలరికార్డ్ పరిశీలించారు మేను ఏ విధంగా పెడుతున్నారో పిల్లలకు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండలం ఎంపీపీ బాకా ఈశ్వరి.వైస్ ఎంపీపీ శెట్టి ఆనంద్ పోతాంగీ సర్పంచ్ వెంకటరావు మాజీ జెడ్పీటీసీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు నాయకులు సింహాచలం,సునిల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండలం కార్యదర్శి వినోద్ సర్పంచ్ పోరాం అద్యక్షులు హరి మాజీ ఎంపిటిసి మహాదేవ్. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 7 నుంచి విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాలు

- విశాఖ నగరం వేద ధ్వనితో ప్రతిధ్వనించేలా కార్యక్రమాలు
- దేశ రక్షణ కోసం రాజశ్యామల యాగాన్ని, లోక కళ్యాణార్థం చతుర్వేద పారాయణను చేపడతారు
- 8వ తేదీన రథసప్తమి సందర్భంగా త్రిచ, సౌర విధానంగా సూర్యారాధన
- విశాఖ తీరంలో ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసేలా సాంస్కృతిక కార్యక్రమాలు

**పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి ఆధ్వర్యంలో ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి పర్యవేక్షణలో ఏర్పాట్లు**






విశాఖపట్నం/పెందుర్తి (విజయభాను న్యూస్) : విశాఖ శ్రీ శారదాపీఠం వార్షిక మహోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. పీఠం ప్రాంగణంలో ఫిబ్రవరి 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. 7వ తేదీ సోమవారం ఉదయం 7 గంటల 23 నిముషాలకు వార్షిక మహోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి ఆధ్వర్యంలో ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి పర్యవేక్షణలో ఏర్పాట్లు చేపట్టారు. విశాఖ నగరం వేద ధ్వనితో ప్రతిధ్వనించేలా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

వందాలాది మంది పండితులు ఈ ఉత్సవాలలో భాగస్వాములవుతారు. ఉత్సవ సమయంలో ఐదు రోజులపాటు దేశ రక్షణ కోసం రాజశ్యామల యాగాన్ని, లోక కళ్యాణార్థం చతుర్వేద పారాయణను చేపడతారు. సర్వజనుల హితాన్ని కాంక్షిస్తూ నిత్యం విశేష హోమాలు తలపెడుతున్నారు. వీటిలో శ్రీ లక్ష్మీ గణపతి హోమం, శ్రీ మేధా దక్షిణామూర్తి హోమం, వనదుర్గా హోమం, మన్యుసూక్త హోమం, రుద్రహోమం ఉంటాయి. ఈనెల 8వ తేదీన రథసప్తమి సందర్భంగా త్రిచ, సౌర విధానంగా సూర్యారాధన చేస్తారు. 10వ తేదీన సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆరాధిస్తూ ఉదయం షణ్ముఖ యాగం, సాయంత్రం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవం, రాత్రి వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం జరుగుతాయి.

శ్రీ శారదా స్వరూప రాజశ్యామల, చంద్రమౌళీశ్వరులకు ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి నిత్య పీఠార్చన ఉంటుంది. విశాఖ తీరంలో ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. యజ్ఞ యాగాదులు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి పిలుపునిచ్చారు.

హైందవ ధర్మ పరిరక్షణకు దోహదపడేలా, వేదోక్తంగా వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని వివరించారు.






## ఈనెల 9న శ్రీ శారదాపీఠంనకు సీఎం జగన్ రాక


ఫైల్

ఈ నెల 9వ తేదీ బుధవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ శ్రీ శారదాపీఠం వార్షిక మహోత్సవాల్లో పాల్గొంటారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉత్సవాల్లో భాగస్వాము లవుతారు.

రాజ శ్యామలయాగంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. విశాఖ శ్రీ శారదాపీఠం వార్షిక మహోత్సవాలను సీఎం జగన్ ఏటా క్రమం తప్పకుండా హాజరవు తున్నారు. 2015 నుంచి ఈ వేడుకలకు జగన్మోహన్ రెడ్డి వస్తున్నారు. విశాఖ శ్రీ శారదాపీఠం వార్షిక మహోత్సవాల్లో జగన్మోహన్ రెడ్డి పాల్గొనడం ఇది ఎనిమిదవ సారి కాగా ముఖ్యమంత్రి హోదాలో మూడోసారి హాజరవుతున్నారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com